COMMUNIST PARTY OF INDIA (MARXIST)

ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం:

విజయవాడ,
తేది : 2 జూలై, 2020.

## జూలై 3 కార్మికుల సహాయనిరాకరణ, శాసనోల్లంఘనకు సిపిఐ(యం) మద్దతు

దేశవ్యాప్తంగా జూలై 3న కేంద్ర కార్మికసంఘాలు, ఉద్యోగసంఘాలు, స్వతంత్రఫెడరేషన్లు కలిసి కేంద్ర ప్రభుత్వ కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ నిర్వహిస్తున్న సహాయనిరాకరణ, శాసనోల్లంఘనకు సిపిఐ(ఎమ్) ఎపి రాష్ట్ర కమిటి సంపూర్ణ మద్దతు తెలుపుతున్నది.ప్రభుత్వాలు వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నది.

కరోనా మహమ్మారిని అడ్డుపెట్టుకొని ప్రభుత్వాలు తమ కార్మిక వ్యతిరేక విధానాలను అమలు చేస్తున్నాయి. పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాస్తున్నాయి. పని గంటల పెంపు, కార్మిక చట్టాలను యాజమాన్యాలు అమలు చెయ్యనవసరంలేదంటూ మినహాయింపులను ఇస్తున్నాయి. ఉపాధి కోల్పోయిన అసంఘటిత రంగ, వలస కార్మికులను ఆదుకోవడంలేదు. ప్రభుత్వ రంగసంస్థలను ప్రైవేటీకరిస్తున్నది. ఈ విధానాలను విడనాడాలని సిపిఐఎమ్ డిమాండ్ చేస్తున్నది.

లాక్‌డౌన్ కాలానికి అందరికి పూర్తి వేతనాలు చెల్లించాలని, ఆర్‌టిసిలోని కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్‌తో సహాఎవ్వరిని తొలగించరాదని, అన్ని పరిశ్రమలు, విద్యాలయాలు,సంస్థలలో ఉపాధి కొనసాగేలా చర్యలు తీసుకోవాలని, ఆదాయపు పన్ను పరిధిలోలేని ప్రతి కుటుంబానికి నెలకు రూ.7,500/- ఆర్థికసహాయం, అవసరమైన నిత్యవసర వస్తువుల సరఫరా చెయ్యాలి. కరోనా సేవలో ఉన్న వైద్య, ఆరోగ్య శాఖతో సహా అన్ని శాఖల, క్యాడర్ల ఉద్యోగులకు, ఆశా, అంగన్‌వాడీ తదితర స్కీమ్ వర్కర్లు, పారిశుద్ధ్య కార్మికులకు, సచివాలయ ఉద్యోగులకు, వాలంటీర్లకు అన్ని రకాల భద్రతా పరికరాలు, ఉచిత ఆరోగ్యం మరియు జీవిత బీమా సౌకర్యాలు, ఒక నెల వేతనం అదనంగా ప్రోత్సాహకంగా చెల్లించాలి.కాంట్రాక్ట్,ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం వేతనాలు చెల్లించాలి, రెగ్యులరైజ్ చేయాలి. షెడ్యూల్డ్ పరిశ్రమలలో కనీసవేతనాలు సవరించాలి. భవననిర్మాణ,ఆటో, రవాణా కార్మికులకు రూ.10,000/- చెల్లించాలని విద్యుత్ చట్ట సవరణలు ఉపసంహరించుకోవాలి. సిపిఎస్ రద్దుచేయాలని, డిఎ స్థంభింప చెయ్యడానికి కేంద్రం రద్దుచెయ్యాలని, సిపిఐ (ఎమ్) డిమాండ్ చేస్తున్నది.

(పెనుమల్లి మధు)
రాష్ట్ర కార్యదర్శి